# సాక్షి తిరుపతి

సోమవారం । 15 । ఏప్రిల్ । 2024






**వేటకు విరామం**

సముద్రంలో చేపల వేటను సోమవారం నుంచి జూన్14వ తేదీ వరకు నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. - 8లో



**వైఎస్సార్‌సీపీలోకి వలసలు**

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేనకు చెందిన పలువురు నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. - 8లో




**రూ.6.5 కోట్ల బంగారం స్వాధీనం**

నెల్లూరు నుంచి తిరుపతి తరలిస్తున్న బంగారు ఆభరణాలను బూదనం టోల్‌ప్లాజా వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. - 8లో

## న్యూస్‌రీల్

### క్రీడా స్ఫూర్తిని చాటేందుకే 5కే రన్



జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

**ఏర్పేడు :** క్రీడా స్ఫూర్తిని చాటేందుకే 5కే రన్ నిర్వహించినట్లు ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కేఎస్ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఏర్పేడు సమీపంలోని ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 5కే రన్ చేపట్టారు. జెండా ఊపి రన్‌ను ప్రారంభించిన అనంతరం డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఉమ్మడి లక్ష్యాన్ని సాధించేందుకు విభిన్న రంగాలకు చెందిన వ్యక్తులను ఒక చోట చేర్చుతాయన్నారు. యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయని వెల్లడించారు. వెల్‌నెస్, పోటీ స్ఫూర్తిని ప్రోత్సహించడంలో స్పాన్సర్లకు ముఖ్యమైన మైలురాయిని సూచిస్తాయని వివరించారు. వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి 400 మంది విద్యార్థులు హాజరుకావడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు పతకాలు, నగదు బహుమతులు పంపిణీ చేశారు.

### శ్రీవారి దర్శనానికి 24 గంటలు

**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లన్నీ నిండాయి. క్యూలైన్ కృష్ణ తేజ అతిథిగృహం వద్దకు చేరింది. శనివారం అర్ధరాత్రి వరకు 82,139 మంది స్వామివారిని దర్శించుకోగా, 39,849 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.97 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

### అందరికీ స్ఫూర్తి అంబేడ్కర్



మాట్లాడుతున్న టీటీడీ డీఈఓ భాస్కర్‌రెడ్డి

**తిరుపతి కల్చరల్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సిద్ధాంతాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతి మహతి కళాక్షేత్రంలో టీటీడీ నిర్వహించిన అంబేడ్కర్ 133వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రయోజనాల పరిరక్షనకు అంబేడ్కర్ అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. టీటీడీ చీఫ్ పీఆర్‌ఓ డాక్టర్ టి.రవి మాట్లాడుతూ కుల వివక్ష నిర్మూలన, విద్యను ప్రోత్సహించడం వంటి సామాజిక సంస్కరణ ఉద్యమాలను అంబేడ్కర్ చేపట్టినట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని రూపొందించడంతో పాటు సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓలు గోవిందరాజన్, లక్ష్మణ్ నాయక్, దేవేంద్రబాబు, స్నేహలత పాల్గొన్నారు.

### ఘనంగా ఆరుద్ర పూజలు



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న అర్చకులు

**శ్రీకాళహస్తి:** ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిదంపతులు పట్టణ సమీపంలోని ఊరందూరులో వెలసిన శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఉదయం ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు విశేష అభిషేకాలు జరిపించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ స్వామి అమ్మవార్లను చప్పరాలపై అధిష్టింపచేసి ఊరేగింపుగా నీలకంఠేశ్వరాలయానికి తీసుకెళ్లారు. అక్కడ పూజల అనంతరం స్వామి అమ్మవార్లు తిరిగి పానగల్, అగ్రహారం, సన్నిధివీధి, నాలుగు మాడ వీధుల మీదుగా ముక్కంటి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ● మహనీయునికి నివాళి



బీఆర్ అంబేడ్కర్ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం తిరుపతిలోని అంబేడ్కర్ విగ్రహానికి కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ అదితీసింగ్, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. – తిరుపతి కల్చరల్

## ఆరంభం.. అగస్తీశ్వరుని సంబరం

**నారాయణవనం:** మండలంలోని సముదాయంలో వెలసిని మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేకువనే స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను తిరుచ్చిపై కొలువుదీర్చారు. ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తీసుకవచ్చారు. వేద మంత్రాల నడుమ నందీశ్వరుని చిత్రపటాన్ని ధ్వజస్తంభాన్ని అధిరోహింపజేశారు. ఈ క్రమంలోనే ఉత్సవర్లకు వేడుకగా స్నపన తిరుమంజనం చేపట్టారు. దూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ఉత్సవర్లను విశేషంగా అలంకరించి చంద్రప్రభ వాహనంపై కొలువుదీర్చారు. మేళ తాళాలు, కోలాటాల మధ్య స్వామి వారు సముదాయం గ్రామ వీధుల్లో విహరిస్తూ హారతులను అందుకున్నారు. కార్యక్రమాల్లో టీటీడీ ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, అర్చకులు రమేష్ గురుకుల్, గౌతమ్ గురుకుల్ పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం అగస్తీశ్వర స్వామివారు సింహవాహనంపై ఊరేగనున్నారు.



చంద్రప్రభ వాహనంపై ఆదిదంపతులు



ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

పేదల పక్షాన నిలబడ్డారు.. సంక్షేమ పథకాలతో ఆదుకున్నారు.. అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేశారు.. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించారు.. లక్షలాది మంది సొంతింటి కల నెరవేర్చారు.. అవ్వాతాతల ఆత్మగౌరవానికి ఆలంబనగా నిలిచారు.. నిరుపేద విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేశారు.. పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేశారు. నిత్యం జనం కోసమే తపించారు. ప్రజాసేవకే అహర్నిశలు శ్రమించారు.. ఉన్నతమైన విలువలు పాటిస్తూ పెత్తందార్లపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. అలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి హేయమని పలువురు నేతలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మండిపడుతున్నారు. హత్యారాజకీయాలకు పాల్పడడంపై ఆందోళన చెందుతున్నారు. కనీస మానవత్వం కూడా లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు, లోకేష్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఎమ్మెల్యే భూమన ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, తిరుపతి వాసులు



హత్యా రాజకీయాలు నశించాలంటూ భూమన నినాదం

- సీఎం వైఎస్ జగన్‌పై దాడిని ఖండించిన నేతలు
- కొవ్వొత్తుల ర్యాలీలు.. నల్లబ్యాడ్జీలతో ప్రదర్శనలు
- కూటమి పార్టీలపై వెల్లువెత్తిన నిరసనలు
- హత్యా రాజకీయాలు మానుకోవాలంటూ ఆందోళనలు

# జనాగ్రహం

### జగన్‌పై రాళ్ల దాడి ప్రతి పేద గుండెకూ తగిలింది!

'సంక్షేమ సారథి, ప్రజాసేవకుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై చేసిన రాళ్ల ప్రతి పేదవాడి గుండెకూ తగిలింది. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేకే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ రాళ్లదాడి చేయించారు. వాళ్లిద్దరూ నిర్వహించే ప్రతి సభలోనూ జగన్‌ను అంతమొందిస్తామని చెప్పడం వెనుక వారి హత్యారాజకీయాలు అర్థమవుతున్నాయి. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురాలోచనతో కుట్రపూరిత, హత్యారాజకీయాలకు పాల్పడుతున్నారు. చంద్రబాబు, పవన్‌లు జగనన్నను రాళ్లతో కొట్టించారు.. వారిని రాష్ట్ర ప్రజలు ఓట్లతో కొడతారు'. అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ధ్వజమెత్తారు.



నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



శ్రీకాళహస్తిలో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తదితరులు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి అర్బన్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం విజయవాడలో జరిగిన రాళ్లదాడిపై జిల్లావ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నేతలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మండిపడ్డారు. ఆదివారం ఈమేరకు వివిధ ప్రాంతాల్లో ఆందోళనలు, ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

**శ్రీకాళహస్తి :** ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పట్టణంలోని 16వ వార్డు నుంచి 20వ వార్డుల్లో నల్లబ్యాడ్జీలతోనే ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరాలయ కమిటీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, నేతలు సిరాజ్‌బాషా, గోరా పాల్గొన్నారు.

**చంద్రగిరి :** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నేతృత్వంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సత్యవేడు :** నియోజకవర్గంలోని నారాయణవనంలో వైఎస్సార్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ వద్ద వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ నిరసన తెలిపారు. కార్యక్రమంలో నేతలు దివాకర్ రెడ్డి, సారకాయలు, వెంకటరమణ, అన్నాదొరై పాల్గొన్నారు.వరదయ్యపాళెంలో పార్టీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి తదితరులు ఆందోళన చేపట్టారు.

**సూళ్లూరుపేట :** ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య నేతృత్వంలో నిరసన చేపట్టారు.చంద్రబాబు నీచమైన రాజకీయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సత్యనారాయణరెడ్డి, బాలచంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

**వెంకటగిరి :** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. కూటమి నేతలు హింసాత్మక రాజకీయాలు మానుకోవాలని కోరారు.

**గూడూరు :** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నేతృత్వంలో నిరసన వ్యక్తం చేశారు. గూడూరు రూరల్‌లోని రామలింగాపురంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. టీడీపీ నేతల వైఖరిపై పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ముస్లింలు నిరసన తెలిపారు.

### బాబు, పవనే కారకులు

**సాక్షి, తిరుపతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి కారకులు చంద్రబాబు, పవన్‌కళ్యాణే అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే వారు చేసిన రెక్కీ మాత్రమే ఇది అన్నారు. విజయవాడలో శనివారం రాత్రి సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక జీవకోన వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి స్థానికులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. భూమన కరుణాకరరెడ్డి నల్ల కండువా కప్పుకుని, భూమన అభినయ్ నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగనన్నకు హాని జరిగితే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. ప్రజలకు మంచి జరగడం ఇష్టం లేకనే... వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై చంద్రబాబు, పవన్ కల్యాణ్ హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ హత్యారాజయాలు నశించాలని డిమాండ్ చేశారు. రెండు మూడు నెలల నుంచి జగన్‌మోహన్‌రెడ్డిని అంతం చేస్తాం అని వీళ్లిద్దరూ అంటున్నారని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నేరుగా రాజకీయల్లో ఎదుర్కొనే శక్తి లేక, భౌతికంగా అంతమొందించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు హస్తాలు రక్తసిక్తమైనవే అని, వంగవీటి రంగా హత్య వెనుక చంద్రబాబు నాయుడు ఉన్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడూ జగన్‌మోహన్‌రెడ్డిని అంతం చేయాలనే లక్ష్యంగా ఈ దాడి చేశారని అన్నారు. ఈ హత్య రాజకీయాలను ఖండిస్తూ తిరుపతిలో వేలాది మంది ప్రజలు రోడ్ల మీదకొచ్చి నిరసన తెలియజేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల గుండెల్లో కొలువైన మహా నాయకుడు వైఎస్ జగన్‌కు ఏదైన ప్రమాదం పొంచి ఉందని రాష్ట్ర ప్రజలంతా భయపడుతున్నారని భూమన ఆందోళన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల కిందట చంద్రబాబు పై అలిపిరిలో దాడి జరిగితే.. కనీసం తెలుగుదేశం వాళ్లు కూడా నిరసన చేయలేదన్నారు. దివంగత వైఎస్సార్, తాను మాత్రమే అప్పట్లో తిరుపతిలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పాల్గొన్నారు.



సత్యవేడు : ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తదితరులు



సీఎం వైఎస్ జగన్‌పై దాడిని ఖండిస్తున్న గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ



హింసా రాజకీయాలపై అభినయ్ ఆవేదన



చంద్రగిరి : జగనన్నపై దాడికి నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న యువత



దాడి దారుణమంటూ.. మోహిత్‌రెడ్డి ఆవేశం

## క్లుప్తంగా

### అలసత్వం లేకుండా విధులు


అధికారులకు సూచనలిస్తున్న నెల్లూరు ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

రాపూరు : అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ స్పష్టం చేశారు. ఆదివారం రాపూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలను బోర్డుపై తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేసి వారిపై నిఘా పెట్టాలలని తెలిపారు. ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా భరోసా కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి, సీఐ సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రి పాల్గొన్నారు.

### ఇంట్లో చోరీ


ఘటనాస్థలంలో వివరాలు సేకరిస్తున్న ఏఎస్ఐ రమేష్‌బాబు

బుచ్చినాయుడుకండ్రిగ : స్థానిక గ్రామ సచివాలయం సమీపంలోని ఓ ఇంట్లో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. సుమారు 48 గ్రాముల బంగారు నగలను అపహరించాడు. వివరాలు.. చెంచురెడ్డి, ఆయన భార్య ఇంటి బయట నిద్రిస్తున్నాడు. ఇంటికి తాళం వేయకపోవడంతో దుండగుడు సులువగా లోపలికి ప్రవేశించాడు. డ్రస్సింగ్ టేబుల్ డ్రాలో పెట్టిన ఆభరణాలను చోరీ చేశాడు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఈ విషయాన్ని బాధితులు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహం, ఏఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

గుమ్మళ్లదిబ్బ వద్ద వేట విరామం కారణంగా నిలిపి వేసిన బోట్లు



# వేటకు విరామం!

వేకువ జామునే నిద్ర లేచి.. చద్దన్నం బాక్సు చేతపట్టుకుని .. పడవపై హైలో హైలెస్సా.. అంటూ సముద్రంలోకి వెళ్లి చేపలను వేటాడడం.. దొరికిన మత్స్య సంపదను ఒడ్డుకు చేర్చి విక్రయించడం.. వచ్చిన సొమ్ముతో కుటుంబాలను పోషించుకోవడం.. ఇదీ మత్స్యకారుల నిత్య జీవనం. వేట సమయంలో చేపలు దొరక్కపోతే పూట గడవని పరిస్థితి ఎందరిదో. ఇలా బతుకు బండిని నడిపించే కడలి పుత్రులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలతో అండగా నిలిచింది. నాలుగేళ్లుగా వేట నిషేధ కాలంలో ముందస్తుగానే పరిహారం అందిస్తోంది. అలాగే బోట్లకు సబ్సిడీపై డీజిల్ పంపిణీ చేస్తోంది. సాగరంలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాలను ఆదుకునేందుకు బీమా సొమ్మును రెట్టింపు చేసింది. ఈ క్రమంలో కడలి పుత్రుల అభ్యున్నతికి పూర్తి సహకారం అందిస్తోంది.

- నేటి నుంచి జూన్ 14 వరకు ప్రకటించిన ప్రభుత్వం
- మత్స్య సంపద అభివృద్ధే లక్ష్యం
- కడలి పుత్రులకు పరిహారంతో ఉపశమనం
- కోడ్ కారణంగా ఎన్నికల తర్వాత 'భరోసా' పంపిణీకి అవకాశం

| మత్స్యకారులకు వేట విరామ సమయంలో | |
|---|---|
| నాలుగేళ్లుగా అందించిన పరిహారం | రూ.11,37,30,000 |
| డీజిల్ సబ్సిడీ కింద అందించిన మొత్తం | రూ.23,65,200 |

చిల్లకూరు/వాకాడు : సముద్రంలో మత్స్య సంపద అభివృద్ధి కోసం చేపల సంతానోత్పత్తి సమయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 61 రోజుల పాటు వేటకు విరామం ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి నుంచి జూన్ 14వ తేదీ వరకు సముద్రంలో మత్స్యకారులు చేపల వేట సాగించకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఈ సమయంలో గంగపుత్రుల పొట్ట పోషణకు ప్రభుత్వం రూ.10వేల చొప్పున పరిహారం అందిస్తోంది. నాలుగేళ్లుగా రూ.11,37,30,000లను మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసింది. అయితే ఈ పర్యాయం మాత్రం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలింగ్ అయిన తర్వాత గంగపుత్రులకు పరిహారం సొమ్ము అందించేందుకు చర్యలు చేపట్టింది.

**గతంలో అన్నీ అవస్థలే..!**

టీడీపీ ప్రభుత్వం హయాంలో మత్స్యకారులను పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ సమయంలో వేటకు విరామం ప్రకటించినప్పుడు మత్స్యకారులు దినసరి కూలీలుగా మారాల్సిన దుస్థితి ఉండేది. ఒకప్పుడు రిలీఫ్ కమ్ సేవింగ్స్ స్కీమ్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం రూ.1,800లు అందించేవి. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఆ ఏడాది కాలం ఈ పథకాన్ని సైతం ఎగ్గొట్టింది. 2015–16లో కుటుంబానికి రూ.2వేలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంది. తర్వాత 2019లో ఎన్నికలు రావడంతో వేట విరామ పరిహారాన్ని రూ.4 వేలకు పెంచి కొంత మందికి మాత్రమే ఇచ్చి సరిపెట్టింది.

**బాసటగా నిలిచిన ప్రభుత్వం**

జిల్లాలోని 5 మండలాల్లో 75 కిలోమీటర్లు పొడవునా సముద్ర తీరం విస్తరించి ఉంది. వాకాడు, కోట, చిల్లకూరు, తడ, సూళ్లూరుపేట మండలాల్లో 42 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. 70 వేల మంది మత్స్యకారులు ఉన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారులు 12 వేల మంది,1,022 బోట్లు ఉన్నాయి. 31 ఫిష్ లాండ్స్ ఉన్నాయి. వీరందరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ అమలు చేశారు. వేట విరామ పరిహారాన్ని రూ.10 వేలకు పెంచారు. అదీ విరామం ప్రకటించిన సమయానికి ముందుగానే పరిహారం నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. మత్స్యకార ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంపుదల చేశారు. డీజిల్‌పై సబ్సిడీ రూ.9లకు పెంచారు. 50 ఏళ్లు నిండిన మత్స్యకారులకు పింఛన్లు పంపిణీ చేశారు. గంగపుత్రుల జీవనానికి అన్ని విధాలుగా బాసటగా నిలిచారు.


వలలు భద్రపరుచుకుంటున్న మత్స్యకారుడు

**టీడీపీ హయాంలో తిప్పలు పడ్డాం**



మమ్మల్ని చంద్రబాబు కేవలం ఓటర్లుగానే చూస్తారు. అంతే కానీ ఏమాత్రం సాయం చేసింది లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల స్థితి గతులను మార్చేశారు. మాలాంటి పేదలను ఆర్థికంగా ఆదుకున్నారు. ఏటా మత్స్యకార భరోసా కింద రూ.10వేల చొప్పున వేట విరామానికి ముందుగానే అందింస్తున్నారు.

– మునస్వామి, మత్స్యకారుడు, ఓడపాళెం, వాకాడు మండలం

**మా బతుకులు మారాయి**



వేట తప్ప మరేమీ తెలియని మాకు జగనన్న ప్రభుత్వం అండగా నిలిచింది. గడిచిన నాలుగేళ్లలో నాకు రూ.40 వేల మత్స్యకార భరోసా అందింది. అలాగే మేము వేటకు వాడే బోట్లకు గతంలో రూ.3ల సబ్సిడీ ఉండేది. దాన్ని రూ.9లకు పెంచారు. అలాగే మాకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఈ ప్రభుత్వంలో నిజంగా మా బతుకులు మారాయి.

– కొండూరు సోమయ్య, మత్స్యకారుడు, తూపిలిపాళెం, వాకాడు మండలం

**ఆదాయం కళ్లజూస్తున్నాం**



గత టీడీపీ ప్రభుత్వం కంటే జగనన్న ప్రభుత్వంలో మా జీవనశైలి సమూలంగా మారింది. గతంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా వేట నష్టాల్లో సాగడమే కాకుండా, వచ్చిన కొద్దిపాటి మత్స్యసంపదను అమ్ముకోవడానికి తిప్పలు పడ్డాం. అయితే జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత పలు రాయితీలు కల్పించడంతో వేటలో ఖర్చులు బాగా తగ్గాయి. ఇప్పుడు పెట్టుబడులు పోను ఆదాయం కళ్లజూస్తున్నాం.

– పామంజి యర్నాపూర్, మత్స్యకారుడు, కొండూరుపాళెం, వాకాడు మండలం

## షార్‌లో ఘనంగా అంబేడ్కర్ జయంతి



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న షార్ అధికారులు

సూళ్లూరుపేట : అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పిలుపునిచ్చారు. ఆదివారం సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని బ్రహ్మప్రకాష్ హాలులో అంబేడ్కర్ 133 జయంతిని ఘనంగా నిర్వహించారు. షార్‌లోని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అధికారులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నిశాళులర్పించారు. అనంతరం షార్ డైరెక్టర్ రాజరాజన్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆ రోజుల్లో అంటరానితనాన్ని భరిస్తూనే ఉన్నతంగా చదువుకుని ప్రపంచ మేధావి అనిపించుకున్నారని కొనియాడారు. చదువుకు ఎంత గౌరవం వుందో ఆయన ఈ సమాజానికి చూపించారని తెలిపారు. కార్యక్రమంలో షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ సెంథిల్‌కుమార్, అధికారులు సయీద్ ఆమీద్, ఎస్.శంకరన్, పి.సునీల్ పాల్గొన్నారు.

## కైలాసనాథకోనలో రోడ్డు వివాదం

– అటవీశాఖపై దేవదాయశాఖ ఫిర్యాదు


రోడ్డుపై అడ్డుగా సిమెంట్ బస్తాలు వేసి పనులు చేస్తున్న కార్మికులు

నారాయణవనం:మండలంలోని కైలాసనాథకోనలో పర్యాటక అభివృద్ధి పేరుతో అటవీశాఖ అధికారులు రోడ్డు మూసివేశారని దేవదాయశాఖ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆలయ అధికారి కృష్ణనాయక్, ఆలయ కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం యాదవ్ కథనం మేరకు .. ఆధ్యాత్మిక, పర్యటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న కైలాసనాథకోనకు రోజూ వందల సంఖ్యలో సందర్శకులు, భక్తులు వస్తుంటారని తెలిపారు. అభివృద్ధి పనుల నెపంతో అటవీశాఖ అధికారులు కైలాసకోనకు వెళ్లే దారికి అడ్డుగా సిమెంట్ బస్తాలు, ఇసుక వేసి రాకపోకలకు అంతరాయం కల్పించారన్నారు. ప్రశ్నించిన భక్తులు, పర్యటకులపై పుత్తూరు, కార్వేటినగరం అటవీశాఖ అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, దాడులకు సైతం పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో సీఐ భాస్కర్ నాయక్ ఆదేశాలతో పోలీసులు పనులను ఆపించి, సిమెంట్ బస్తాలను రోడ్డుపై నుంచి తొలగించారు.

## గోడ పక్కన గుర్తు తెలియని మృతదేహం

గూడూరురూరల్ : మండలంలోని గోగినేని పురం సమీపంలో సిట్రస్ ఫ్యాక్టరీ గోడ పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి ఆదివారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సుమారు నాలుగు రోజుల క్రితం ఆ వ్యక్తి (55) మృతి చెంది ఉంటాడని, దేహం కుళ్లిపోవడంతో ఆనవాళ్లు తెలియడం లేదని పోలీసులు తెలిపారు. మృతుడి ఒంటిపై ఫుల్‌హ్యాండ్స్ బ్లాక్ షర్టు, బ్లాక్ ఫ్యాంటు ఉందని వెల్లడించారు. మృతదేహాన్ని పరిశీలిస్తే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని, పోస్టుమార్టం అనంతరం వివరాలు తెలియవచ్చని చెప్పారు. మృతదేహాన్ని గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రూ.6.5 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం


బంగారు ఆభరణాలు తరలిస్తున్న వాహనం

చిల్లకూరు: నెల్లూరు నుంచి తిరుపతికి తరలిస్తున్న బంగారు ఆభరణాలను పోలీసులు పట్టుకుని చిల్లకూరు స్టేషన్‌కు తరలించిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం.. చెన్నై– కోలకత్తా జాతీయ రహదారి, బూదనం టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో పలు గోల్డ్ షోరూంలకు చెందిన రూ 6.50 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ వాహనం నెల్లూరు నుంచి తిరుపతికి వెళుతున్నట్లు గుర్తించారు. అయితే వాహనంలో ఉన్న షోరూం ప్రతినిధులు బంగారు ఆభరణాలకు చెందిన అన్ని బిల్లులు ఉన్నట్లు పోలీసులకు తెలిపారు. అయితే పోలీసులు, ఆభరణాలకు చెందిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు జీఎస్టీ అధికారులకు సమచారం ఇచ్చారు. దీంతో అధికారులు స్టేషన్‌కు వచ్చి వాహనంలో ఉన్న ఆభరణాలను బయటకు తీసి అందుకు సంబంధించిన బిల్లులు పరిశీలిస్తున్నారు. వస్తువులకు, బిల్లుల్లో ఉన్న బరువుకు ఏదైనా తేడా ఉందా..? అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఆభరణాలకు చెందిన బిల్లులు ఉన్నప్పటికి వాటిని ఆదాయ పన్ను శాఖ అధికారులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.





# వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ


జీవకోనలో టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష


రేణిగుంటలో టీడీపీ శ్రేణులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సుబ్రమణ్యం

శ్రీకాళహస్తి : జిల్లావ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో పలువురు నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ అభ్యర్థులు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అందులో భాగంగా శ్రీకాళహస్తిలో గాండ్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బీఎం రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్‌జిల్లా ఉపాధ్యక్షుడు బాలిశెట్టి విజయశేఖర్, వారి అనుచరులు మీరావలీ, రసూల్, ధనుష్, పాండు, లక్ష్మి, గీత, పుష్ప, దేశమ్మ, వెంకటేష్, తరుణ్ వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముక్కంటి ఆలయ కమిటీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, సిరాజ్‌బాషా, మాధవి, మునిలక్ష్మి, కంఠా ఉదయ్ కుమార్, పఠాన్ ఫరీద్, పుట్ట హరినాథ్, చంద్ర, లీలావతి, శివకుమార్ యాదవ్, రుష్యేంద్రమణి, బాబు, టైలర్ శ్రీను, షరీఫ్ పాల్గొన్నారు.

**రేణిగుంటలో 100 కుటుంబాల చేరిక**

రేణిగుంట : రేణిగుంట, కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌కు చెందిన 100 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అబ్దుల్ కబీర్, ఇర్ఫాన్ ఆధ్వర్యంలో గుణశేఖర్, మహేష్, సిసింద్రీ, వాణి, సత్యమ్మ, విజయలక్ష్మి, మీనాక్షి, నాగరాజు, సోహెల్, అఫ్రిది, దీప, సురేష్, రుక్సానా, షహీనా, కోలాపురి, పద్మ, తులసమ్మ, గంగమ్మ, మునెమ్మ, జుబేదా, సాయి, శైలజ, సరోజ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు రసూల్, మైనారిటీ మండల అధ్యక్షుడు ఖదీర్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు రఫీ, హసన్ సాహెబ్, సికిందర్, రిజ్వాన్, రిహాన్, మహబూబ్ బాష, చిన్ను, ఇరానీ ఖాదర్, షబ్బీర్, మహబూబ్ బాషా పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నేతలు సుబ్బారెడ్డి, ఎంపీటీసీ కన్నయ్య, ధర్మ, రాజేంద్ర ఆధ్వర్యంలో తారకరామానగర్ వాసులు పార్టీలో చేరారు. వారిలో కుప్పయ్య, కుమార్, కన్నయ్య, విజయ్, దుర్గ, చిత్ర, జ్యోతి, పుల్లమ్మ, రాజకుమార్, షకీరా, పొన్నమ్మ, మునియమ్మ, నరసింహులు, గంగా, రాజు, రామప్రియ, మణియన్, గోవిందు, లమిశ్ అరసు, అప్పు, శ్రీనివాసులు, గోపి, లక్ష్మీ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణమూర్తి, రాజేష్, రవీంద్ర, రమేష్, ధనంజయులు, షాహిదా, స్వర్ణలత పాల్గొన్నారు.

**చెప్పారంటే..చేస్తారంతే : ఎమ్మెల్యే కిలివేటి**

నాయుడుపేటటౌన్: మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి ప్రధాన అనుచరుడు పడగాల శివ ప్రదీప్ సుమారు 350 మంది అనుచరులతో కలిసి ఆదివారం పట్టణంలోని తన కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమెల్యే కిలివేటి సంజీవయ్య వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పారంటే .. తప్పనిసరిగా చేస్తారని వెల్లడించారు. చంద్రబాబు బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తారని తెలిపారు. బాబు నిరంకుశ వైఖరికే వేనాటి రామచంద్రారెడ్డి సైతం వైఎస్సార్‌సీపీలోకి వచ్చేశారని, ముఖ్యమంత్రి జగనన్న ఆయనకు సముచిత స్థానం కల్పిస్తారని వివరించారు. ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని స్పష్టం చేశారు. ఎన్‌డీసీసీబీ మాజీ డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మీ, పార్టీ మండల కన్వీనర్లు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, పాదర్తి హరినాథ్‌రెడ్డి, ఓట్టూరు కిషోర్ యాదవ్, కామిరెడ్డి రాజారెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయ రామయ్య, రాష్ట్ర మహిళ కార్యదర్శి రత్నశ్రీ, చదలవాడ కుమార్, దార రవి, మెస్ భాస్కర్ రెడ్డి ఆశోక్ కుమార్ పాల్గొన్నారు.


గాండ్ల సంఘం నేతకు కండువా వేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

**పార్టీలోకి ఆహ్వానించిన అభినయ్**

తిరుపతి మంగళం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి వస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తెలిపారు. ఆదివారం తిరుపతి 14వ డివిజన్‌లో పెద్దసంఖ్యలో మహిళలు, జీవకోనలో టీడీపీ నేతలు సింహాచలం, మణి ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మేయర్ శిరీష, డిప్యూటి మేయర్ ముద్రనారాయణ, సురేంద్రరెడ్డి, తలారి రాజేంద్ర, అనిల్, మహ్మద్‌రఫీ, రెడ్డప్ప, రమణమ్మ, విడగొట్టి రమణ, గఫూర్, శారద, కవితమ్మ పాల్గొన్నారు.


రేణిగుంటలో తారకరామానగర్‌కు చెందిన టీడీపీ కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


నాయుడుపేటలో పార్టీలో చేరిన నేతలతో ఎమ్మెల్యే సంజీవయ్య తదితరులు


తిరుపతి 14వ డివిజన్ వద్ద పార్టీలో చేరిన మహిళలతో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్